# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 393 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.12.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# తెలంగాణలో బాల భరోసా పేరుతో మరో కొత్త పథకం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11**

ఈ పథకం ద్వారాఐదేళ్ల లోపు చిన్నారులకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉంటాయి.అవసరమైతే ఉచితంగాశాస్త్ర సికిత్సలు చేయబడతాయని వెల్లడి.బిలి సచివాలయంలో కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో వివరించిన మంత్రి సీతక్క.

# తెలంగాణ మహిళా ఋషి రణదీర సీతక్క

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదరణ ఉన్న ఏకైక నాయకురాలు, సీతక్క ,,ఆమె మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న తరుణంలో ఆమెకున్న ప్రజాధరణ ఎంత గొప్పదో మాటల్లో చెప్పనక్కర్లేదు. ఆమె ప్రతిపక్షంలో ఉన్న అధికారపక్షంలో ఉన్న అనునిత్యం ప్రజల పక్షాన వుంటూ.... ప్రజలకు స్వయంగా సహాయ సహకారాలు అందిస్తూ వుంటారు. పలు సందర్భాల్లో వేదికల పై మాట్లాడుతూ.... ప్రజలని ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని, ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. అంటే... సీతక్క కు ప్రజలపై ఉన్న ప్రేమ ఎలాంటిదో చెప్పనక్కర్లేదు. అలాగే మరికొన్ని సదర్భాల్లో వేదికలపై సీతక్క మాట్లాడుతూ ఆదివాసి యువకులు గాని, ఆదివాసి బిడ్డలు తమ కులాన్ని చెప్పుకోవడానికి భయపడుతూ ఉంటారు. కానీ సీతక్క మాత్రం ఎక్కడ తగ్గేదే ఉండదు నేను ఆదివాసి బిడ్డను అని సగర్వంగా చెప్పుకునే వ్యక్తినీ.. తన కులాన్ని కాని తన, జాతిని కాని దాచిపెట్టుకునే అవసరం తనకు లేదు అని బాహాటంగా చెప్పారు. తనకోసం, తన గెలుపు కోసం కష్టపడ్డ వారిని మరువదు అనేది వాస్తవం అలాగే తన వంతు బాధ్యతగా వారికి సహాయం చేసే మంచి మనిషి అనే పేరు




పదిలంగా వున్నది. అందుకనేమో డాక్టర్ బాబాసాహెబ్ ఉపన్యాసాలు రచనలు అనే పుస్తకంలో ఒకానొక సందర్భంలో రచయిత మాట్లాడుతూ అని అంటారు. సీతక్క కూడా తెలంగాణ రాష్ట్రంలో గొప్ప వ్యక్తుల్లో ఒకరుగా వున్నారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సీతక్కకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిది మంచి నిర్ణయమే అని చెప్పవచ్చు. ఉమ్మడి ఆదిలాబాద్ కు ఇన్చార్జిగా భాద్యతలు చెట్టిన రోజు నుండి సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజలు, నాయకులు, అధికారుల మధ్య సమన్వయాన్ని ఏర్పరుస్తు.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గ్రేట్ లీడర్ గా పేరుపొందారు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గిరిజనులు మెజారిటీ జనాభాగా ఉన్నందువలన తన జాతి జనులకు సేవ చేసుకునే భాగ్యం ఇచ్చినందుకు రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.. ఏదేమైనా ప్రజలు సీతక్క వైపే మొగ్గు చూపుతున్న విషయం వాస్తవికం ఎందుకంటే ప్రజల కోసం జీవించే వారి పక్షాన మాట్లాడే నాయకురాలు. అన్నగారిన వర్గాల కోసం ఆదివాసీల ఆత్మబంధువై ప్రజల కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి పునర్జన్మనేది ప్రజాక్షేత్రంలో నేడు మంత్రిగా ఉన్న ఆ మహనీయురాలు ప్రజలే ఆశ ప్రజలే శ్వాస ప్రజల బాగోగులే తన ధ్యాసగా బుల్లెట్ వేగంతో ప్రజాక్షేత్రంలో పార్టీలకతీతంగా అన్ని పార్టీల రాజకీయ ప్రజాప్రతినిధులను ఏకం చేస్తూ అనగారిన వర్గాల అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నారు

# కాళేశ్వరంపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

**కాళేశ్వరం గురించి రెండు రోజుల్లో ప్రెస్ మీట్**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11**

పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. 'కాళేశ్వరానికి సంబంధించిన డాక్యుమెంట్లన్నీ బయటపెడతా. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతున్నది కిషన్ రెడ్డి' అని అన్నారు. అలాగే అధిష్ఠానంతో కర్ణాటకలో కులగణనకు సంబంధించి మాత్రమే చర్చించామని, మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని సీఎం పేర్కొన్నారు.

# నేడు కాళేశ్వరం కమిషన్ విచారణకు మాజీ సీఎం కేసీఆర్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11**

కాళేశ్వరం ఆనకట్టల అంశాలపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచార ణ తుదిదశకి చేరింది. మేడి గడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలపై విచారణ చేస్తు న్న కమిషన్, నేడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని విచారణ చేయనుంది. బ్యారేజీల నిర్మాణ బాధ్యత ల్లో పనిచేసిన అన్ని విభాగా ల ఇంజనీర్లను ఇప్పటికే కమిషన్ విచారించింది. ఏఈఈలు మొదలు ఈఎన్సీ వరకు విచారించిన కమిషన్ సాక్ష్యాలు నమోదు చేసింది. నీటిపారుదల, ఆర్థికశాఖ ఉన్నతాధికారు లు సహా అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నిర్మా ణసంస్థల ప్రతినిధులు, ఇతరులను విచారణ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్– కాగ్? నివేదిక సహా విజిలెన్స్ విభాగం, ఎన్డీఎస్?ఏ ఇచ్చిన నివేదికను కమిషన్ పరిశీలించింది. విచారణ దాదాపుగా పూర్తయిన తరుణంలో విధానపర నిర్ణయాలు, ఆర్థికపర అంశాలపై మాజీమంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఈ నెల 5నే కేసీఆర్ హాజరు కావాల్సి ఉన్నా ఆరోగ్య కారణాల రీత్యా మరో తేదీ అడగ డంతో విచారణ నేటికి వాయిదా వేశారు. ఇప్పటి వరకు కమిషన్ 114 మందిని విచారణ చేసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద రెండుసార్లు పనిచేసిన హరీశ్‌రావు నీటిపారుదలశాఖతో పాటు కొన్నాళ్లు ఆర్థిక శాఖ బాధ్య తులు చూశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమయంతో పాటు మేడిగడ్డ పియర్స్ కుంగిన సమయంలో



నీటిపారుదల శాఖ కేసీఆర్ వద్దే ఉంది. అప్పటివరకు చేసిన విచారణ, అందులో వచ్చిన అంశాల ఆధారంగా కమిషన్ ప్రశ్నావళిని సిద్ధం చేసింది.






# అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దాం

## కలెక్టర్ సిక్త పట్నాయక్



**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం**

రాష్ట్ర ప్రభుత్వం మంత్రిగా నియమించబడ్డ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మక్తల్లోని ఆయన నివాసంలో బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కృతజ్ఞతలు చెప్పారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసి కృషి చేద్దామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్త మంత్రులకు ఏ శాఖలో చెప్పిన సీఎం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11**

సీఎం రేవంత్ దేశ రాజధాని ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు ప్రధాన శత్రువు అని సీఎం ధ్వజమెత్తారు. తాను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. తన దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు కేటాయిస్తున్నట్టు సీఎం వెల్లడించారు. కిషన్ రెడ్డి.. కేసీఆర్ ఒక్కటేనని పేర్కొన్నారు.

# రేపే తల్లుల ఖాతాలో డబ్బులు జమ?

**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 11**

ఎన్నికల్లో కూటమి సర్కార్ ఇచ్చిన హామీలల్లో ముఖ్యమైన హామీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, చంద్రబాబు, సర్కార్,కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు తల్లులకు కానుకగా తల్లికి వందనం అమలు చేయనున్నారు. రేపే తల్లికి వందనం నిధుల విడుదలకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి 15వేలు జమ కానున్నాయి. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది ప్రభుత్వం. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మ్యానిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయించారు. సీఎం చంద్రబాబు. 67లక్షల 27వేల 164 మంది విద్యా ర్థులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింప జేయ నున్నారు. తల్లికి వందనం స్కీమ్ కింద తల్లుల ఖాతాల్లో రూ. 8వేల 745 కోట్లు జమ చేయనుంది ప్రభుత్వం. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్టియర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు



చేయనున్నారు. అడ్మిషన్లు పూర్తి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనుంది. విధి విధానాలను ఖరారు చేస్తూ నేడు జీవో విడుదల చేయనున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పెన్షన్లు పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం–2 పథకాలు అమలు చేసింది కూటమి సర్కార్.

# ప్రభుత్వ బడుల్లోనే పిల్లలకు గట్టి పునాదులు

## నారాయణపేట జిల్లా. ఉపాధ్యాయ సంఘం.




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. తపస్ బడిబాట ప్రచార రథం అభినందనీయం.. మంత్రి వాకిటి శ్రీహరి ప్రచార రథం ద్వారా బడిబాట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణ పేట జిల్లా శాఖా కృషిని రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను కింది స్థాయిలో అందరికీ చేర్చాలని, వెనుకబడిన వర్గాలను సైతం విద్య ద్వారా ఉన్నత స్థితికి చేర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు..విభిన్నమైన ఆలోచనతో ప్రభుత్వ బడులకు ప్రవేశాలను పెంచే ప్రయత్నం ఎంతో మెచ్చుకోదగినదని అన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ,మక్తల్ మండల అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో మంత్రి.ని పూల మొక్కతో సత్కరించి, నోటు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు గురు రాజారావు, భీమిరెడ్డి, నాగార్జున, రాకేష్, పురుషోత్తం, నర్సిరెడ్డి, వెంకట్రాములు, శివశంకర్, శ్రీనివాస్ రావు, రవీందర్ రెడ్డి, రాజా ఆంజనేయులు, జగదీష్,రామాంజనేయులు, డి రవీందర్ రెడ్డి ,రఘు రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి'




నీవాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేటలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బుధవారం ఎంపీ డీకే అరుణ దిల్లీలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్కు వినతి పత్రాన్ని అందించారు. ఇప్పటికే ఇక్కడ సైనిక్ స్కూల్ మంజూరు కాగా అనివార్య కారణాల వల్ల ముందడుగు పడలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్కూల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, వెంటనే ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాలని ఆమె కోరారు.

# కూతురిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయ దంపతులు

## ఉద్యోగ ఉపాధ్యాయ వర్గానికి ఆదర్శ దంపతులుగా నిలిచిన ఊకె కృష్ణ రామేశ్వరి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన పట్ల నమ్మకం



నివాస్ న్యూస్ ఇల్లందు


గుండాల మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం మశివాగు గ్రామానికి చెందిన ఊకె కృష్ణ రామేశ్వరి దంపతులు వారి కుమార్తె ఊకె నమశ్వితని ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతిలో చేర్పించారు.గత సంవత్సరం వరకు ఖమ్మంలోని కార్పొరేట్ పాఠశాలలో చదివించిన నమశ్వితని, తండ్రి ఊకె కృష్ణ ఈ విద్యా సంవత్సరం ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో చేర్పించారు.

ముత్తారపుకట్ట పాఠశాలలో ఉపాధ్యాయులు

కబ్బాకుల రవి,అరె రవికుమార్ ల పని విధానం అంకితభావం క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధనని గమనించి తాము ఈ పాఠశాలలో చేర్పించామని ఊకె కృష్ణ గారు అన్నారు. అదేవిధంగా

ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో నమ్మకం విశ్వాసం కలిగించాలనే ఉద్దేశంతో తమకు కార్పొరేట్ పాఠశాలలో చదివించే ఆర్థిక స్తోమత ఉండి కూడా తమ కూతురిని ప్రభుత్వ పాఠశాలైన ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో చేర్పించామని ఊకె కృష్ణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని,వారి బోధన ద్వారా అన్ని వర్గాల ప్రజలకు గుణాత్మక విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగయ్యాయని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ కోరారు ఈ నిర్ణయం పట్ల ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ, మసివాగు ముత్తారపుకట్ట గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరె%శీ% రవికుమార్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఈసం అంజమ్మ,ఊకె కృష్ణ రామేశ్వరీ గార్లని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారి వైకల్య గుర్తింపు పై డాక్టర్లతో వర్క్ షాప్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11

దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం కీలక నిర్ణయాలు. రాష్ట్రవ్యాప్తంగా 38 ఆసుపత్రుల్లో సదరం పరీక్షలు సదరం సర్టిఫికెట్లు ఆధారంగా ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు, ఇల్లు, చేయుత పెన్షన్.తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క

# నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు ఏళ్ల బాబు కిడ్నాప్




నల్గొండ, నివాస్ న్యూస్ జూన్ 11

బాలుడిని ఒక ముసలామె ఆటోలో ఎక్కించుకొని వెళ్లినట్టు సిసి ఫుటేజ్ ఆధారాలు రంగంలో దిగిన డిఎస్పి శివరాం రెడ్డి నల్లగొండ పట్టణంలోని హెూటల్స్, లాడ్జింగ్,రైల్వే స్టేషన్,బస్ స్టాప్ లలో పోలీసుల గాలింపు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది...

# కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11

గడ్డం వివేక్ – కార్మిక, న్యాయ, క్రీడా శాఖలు వాకిటి శ్రీహరి – పశుసంవర్ధక, కమర్షియల్ టాక్స్ శాఖల అడ్లూరి లక్ష్మణ్ – ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ

# అంగన్వాడీ లో జూన్ 10 నుండి 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట.



కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 11

జూన్ 10వ నుండి 17వ వరకు అమ్మ మాట్ల అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున సిడిపిఓ కళావతి ఆధ్వర్యంలో సెల్ఫీ ఫోటో ర్యాలీ నిర్వహించడం జరిగింది. రోజు మెనూలో భాగంగా అన్ని అంగన్వాడి కేంద్రాలల్లో ఎగ్ బిర్యానీ ప్రారంభించడం జరిగింది ఇ టి కార్యక్రమంలో సిడిపిఓ తో పాటు ఎంపీడీవో రాణి, సూపర్వైజర్ కవిత, పోషణ అభియాన్ బీసీ గారు, మాజీ ఎంపీటీసీ, సంగీత కుశల్ మద్నూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ సందీప్,అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు, గర్భిణీలు బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి వివాదంలో చిక్కుకున్న సింగర్ మంగ్లీ?

## మంగ్లీపై కేసు నమోదు చేసిన పోలీసులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11



ప్రముఖ సింగర్ మంగ్లీ పుట్టి రోజు వేడుకల్లో గంజాయి కలకలం రేగింది. ఈ వేడుక ల్లో భారీగా గంజాయి, విదేశీ మద్యాన్నిపోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ పార్టీకి హాజరైన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ పాజిటివ్‌గా తేలినట్లు సమాచారం. సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకలు జూన్ 10 పదవ తేదీ మంగళవారం నిర్వహించగా.. అదే మంగళవారం సాయంత్రం ఆమె చేవెళ్లలోని త్రిపుర రిసార్టులో బర్త్ డే పార్టీని ఇచ్చింది. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సినీ ఇండస్ట్రీకి చెందిన వారు మొత్తం 48 మంది వరకు ఈ పార్టీకి హాజరు అయ్యారని తెలుస్తోంది. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఈ రిసార్టు పై అర్ధరాత్రి రెండు గంటల తరువాత ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ నిర్ధరణ అయింది. దీంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్, సౌండ్ పొల్యూషన్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు.గంజాయి తీసుకుంటూ దామోదర్ అనే వ్యక్తి పట్టుబడినట్లుగా తెలుస్తోంది. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీని నిర్వహించడం... దీంతోపాటు గంజాయి, విదేశీ మద్యం, దొరకడంతో ఫోక్ సింగర్ మంగ్లీ, త్రిపురా రిసార్ట్ జిఎం శివరామకృష్ణ ల పై కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా డీజేప్లే చేసినందుకు డిజేను పోలీసులు సీజ్ చేశారు.

# లావుడియా తులసి రాకేష్ కుమారుడు మొదటి పుట్టినరోజు సందర్భంగా అకిరానందన్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు



ములుగు జిల్లా జూన్ 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:–

ములుగు జిల్లా మండల్ వెంకటాపూర్ గ్రామం పాపయ్య పల్లి లో ఈరోజు లావుడియా తులసి రాకేష్ దంపతుల కుమారుడు మొదటి పుట్టినరోజు సందర్భంగా నానమ్మ తాతయ్య లావుడియా లత నరసయ్య లక్ష్మి సమ్ములు నాయక్ రాజు నాయక్ కవిత వాగు నాయక్ మామయ్య అత్తమ్మ దివ్యరాజు లావుడియా శారద రాము నాయక్ చాందిదాసు నాయక్ లావణ్య లలిత కరణ్ అజ్మీర ఆనంద దేవి రవి నాయక్ మాలోతు సునీత హనుమంతు లావుడియా వనిత గోవర్ధన్ విజయ హేమ నాయక్ లావుడియా పల్లవి రాజు నాయక్ లావుడియా సరిత గణపతి సునీత సునీల్ నాయక్ లావుడియా అరుణ రాజన్న రాహుల్ నాయక్ పోరిక దీపిక రాజేష్ కైక మాలోతు వేణు నాయక్ వినోద్ బంధుమిత్రులుమొదలైన వారు ఆకిరానందన్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించడం జరిగింది.

# గాలి జనార్ధన్ రెడ్డికి ఊరట

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11



ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు బెయిల్ మంజూరు చేసిన తెలంగాణ హైకోర్టు. గాలి జనార్దన్ రెడ్డి, ఆయన పీఏ అలీఖాన్, బీవీలిగాలి జనార్దన్ రెడ్డికి ఊరట ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు బెయిల్ మంజూరు చేసిన తెలంగాణ హైకోర్టు. గాలి జనార్దన్ రెడ్డి, ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాసరెడ్డి, రాజగోపాలుకు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసిన హైకోర్టు దేశం విడిచి వెళ్లరాదని, రూ. 10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించిన తెలంగాణ హైకోర్టు. సమర్పించాలని షరతు విధించిన తెలంగాణ హైకోర్టు.

# రక్త సంబంధాల గురించి మాట్లాడేందుకు సిగ్గుందా రోజాకు షర్మిల కౌంటర్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 11




వైఎస్ జగన్ పై నిత్యం విమర్శలు చేస్తున్న వైఎస్ షర్మిలకు రక్త సంబంధాల గురించి తెలియదని , సొంత అన్నయ్యపై రాజకీయ స్వార్థం కోసం విమర్శలు చేస్తుందన్న మాజీ మంత్రి రోజాకు తాజాగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు షర్మిల. రక్త సంబంధాల గురించి, అక్కా , చెల్లెళ్ళ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్నారు. రక్త సంబంధం విలువ ఏంటో తనకు మాత్రమే తెలుసు అని అన్నారు ఆమె. తన ఇంటి నుంచే తనపై విష ప్రచారం చేశారని , తనకు అక్రమ సంబంధాలు అంటగట్టారని , తను వైఎస్సార్ కు పుట్టలేదని సైతాన్ సైన్యంతో ప్రచారం చేయించారని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. జగన్ అడిగాడు అని, తన భర్త, పిల్లలను వదిలేసి మూడు వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశానని , అది రక్తసంబంధానికి ఇచ్చిన విలువ అంటూ షర్మిల భావోద్వేగానికి లోనయ్యారు. పాప నీ ప్రాణం కావాలని జగన్ అడిగినా వెంటనే ఇచ్చేదాన్ని అంటూ చెప్పుకొచ్చారు. తల్లిని,చెల్లిని దూరం చేసుకున్న నాడే మీరు మనిషి జాబితా నుంచి బయటకొచ్చారని ఫైర్ అయ్యారు షర్మిల. మీరు అసలు మనుషులు కాదంటూ నిప్పులు చెరిగారు. రక్త సంబంధాల గురించి మాట్లాడేందుకు రోజాకు సిగ్గుండాలి అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు మద్దతు ఇచ్చే పరిస్థితి వైఎస్సార్ బిడ్డకు లేదని, ఎవరు ఎవరికీ మద్దతు ఇచ్చారో రాష్ట్రమంతా తెలుసు అని అన్నారు షర్మిల. ఐదేళ్ళు జగన్ బీజేపీకి మద్దతు ఇచ్చాడని, వైఎస్సార్ వ్యతిరేకించిన పార్టీ కోసం జగన్ ఊడిగం చేశాడని అన్నారు.

# కర్ణాటక మహర్షి వాల్మీకి కార్పొరేషన్ స్కామ్‌లో వివేక్ వెంకట్ స్వామి పేరు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11 కర్ణాటకలో ఎమ్మెల్యేలపై ఈడీ దాడులు మహర్షి వాల్మీకి కార్పొరేషన్ స్కామ్‌లో ఈడీ దూకుడు బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, కంప్లి ఎమ్మెల్యే జేఎన్ గణేన్ నివాసాలలో

కొనసాగుతున్న ఈడీ దాడులు ఈ స్కాంలో నూతన తెలంగాణ మంత్రి వివేక్ వెంకట్ స్వామి పేరు కూడా ఈడీ చేర్చినట్టు సమాచారం.

# భార్య నువ్వు నాకొద్దు చచ్చిపోతే చచ్చిపోయిన భర్త



**సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 11**

భార్య వివాహేతర సంబంధం ఆత్మహత్య చేసుకున్న భర్తనువ్వు నాకు వద్దు.. చచ్చిపో అన్న భార్య.. అవమానంగా భావించి మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న భర్త రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండలో హరీశ్ (36)కు కరీంనగర్ జిల్లా బద్దిపెల్లి గ్రామానికి చెందిన కావేరితో 2014లో వివాహం జరగగా.. వీరికి కూతురు, కుమారుడు ఉన్నారు హరీశ్ ఉపాధి కోసం దుబాయి వెళ్లగా.. అతడి భార్య వివాహేతర సంబంధం పెట్టుకోగా, ఈ విషయంలో ఫోన్లో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది దీంతో ఈ నెల 8న హరీశ్ దుబాయి నుంచి తడగొండకు వచ్చిన క్రమంలో 'నువ్వు నాకు వద్దు.. చచ్చిపో.. నేను రక్షణ్ తోనే ఉంటా' అని భర్తతో తేల్చిచెప్పిన కావేరి దీంతో మనస్తాపం చెంది బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఓ వ్యవసాయ బావిలో ఆత్మహత్య చేసుకున్న హరీశ్ హరీశ్ తల్లి ఫిర్యాదు మేరకు కావేరి, రక్షణ్ పై కేసు నమోదు చేసిన పోలీసులు

# ఇందిరమ్మ ఇళ్ల జాబితా నుండి కాంగ్రెస్ నాయకులు తనపేరు తొలగించారని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం



**మెదక్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 11**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన ఎరుకల అశోక్ అనే యువకుడు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తన పేరు వచ్చినప్పటికీ కొందరు కాంగ్రెస్ నాయకులు తొలగించడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న కుటుంబ సభ్యులు

# మంత్రి పిలుపుకు మంచి స్పందన



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట.జిల్లా. మక్తల్ నియోజకవర్గం. తమ అభిమాన నాయకుడు పెద్దలు డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రి అయిన శుభ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పుస్తకాలు పూల కుండీలు పెన్నులతో మంత్రి ని ఘనంగా సత్కరించి వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు మన ప్రియతమ నాయకుని నిర్మానించే కార్యక్రమంలో భాగంగా శాలువలు పూలతో వృధా ఖర్చులు చేయకుండా సన్మానానికి వచ్చేవారు పెన్నులు పుస్తకాలు పూల కుండీలతో మాత్రమే రావాలని పిలుపునివ్వగా అట్టి పిలుపుకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయా శాఖల అధికారుల నుండి విశేష స్పందన రావడం జరిగింది

## పట్టిచ్చినా పట్టించుకోలేదు!

సత్తెనపల్లి : పట్టణంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను యథేచ్ఛగా అమ్ముతున్నారనే అంశంపై భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు బుధవారం కొన్ని విద్యాసంస్థలను సందర్శించారు. రైల్వే స్టేషన్ సమీపంలోని భాష్యం స్కూల్ ఆధ్వర్యంలో ఉన్న ఓ గోడౌన్‌లో పాఠ్యపుస్తకాలు అమ్ముతుండడాన్ని నాయకులు గుర్తించి నిలదీశారు. అయితే ఆ పుస్తకాల గోడౌన్‌కు తమకు సంబంధం లేదని పాఠశాల నిర్వాహకులు చెప్పారు. ఎంఇఒకు ఎస్ఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు చేయడంతో ఎంఇఒ కార్యాలయం సిబ్బంది, సీఆర్పీ ఇందిరా పుస్తకాల గోడౌన్‌కు చేరుకున్నారు. పాఠ్యపుస్తకాల అక్రమ అమ్మకంపై ప్రశ్నించగా నిర్వాహకులు డొంకతిరుగుడు సమాధానమిచ్చినా ఆమె వెనుదిరిగి వెళ్లడంపై ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఎంఇఒ రాఘవేంద్రరావుకు వినతిపత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.అమూల్య మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాలను తమవద్దే కొనాలంటూ నిబంధన పెట్టడంతోపాటు వేలకువేల డబ్బును గుంజుతున్నారని, ఇది తల్లిదండ్రులకు పెనుభారమవుతోందని ఆవేదన వెలిబుచ్చారు.

# ఆడబిడ్డలను టచ్ చేయాలంటే భయపడాలి సీఎం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 11**

గంజాయి ముఠాల ఆటకట్టించేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నామని, ఆడబిడ్డలను టచ్ చేయాలంటే భయపడే స్థితి తేవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి అనంతపురంజిల్లాలో నేర ఘటనలపై ఆయన సమీక్ష నిర్వహించారు. హత్య, హత్యాచారం కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పక్కాగా ఆధారాలు సేకరించి కఠిన చర్యలు పడేలా చూడాలన్నారు. ఈ సందర్భంగాదర్యాప్తు,చర్యలవివరాలను డిజిపిఉన్నతాధికారులు సీఎంకు వివరించారు.

# ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సైయెంట్ ఫౌండేషన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 11**

ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ప్రధానంగా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించనున్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి.

# తల్లికి వందనం అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 11**

సమీక్షకు హాజరైన లోకేష్, పయ్యావుల రేపటి నుంచి స్కూళ్లు రీ ఓపెన్ తల్లికి వందనం, విద్యార్థుల సంఖ్య, నిధులపై చర్చ ఈ నెలలోనే తల్లికి వందనం ఇస్తామన్న ప్రభుత్వం

# హైకోర్టును ఆశ్రయించిన మాజీ మంత్రి పేర్ని నాని



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 11**

నకిలీ పట్టాల పంపిణీ కేసులో అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన పేర్ని నాని, ఆయన కుమారుడు పేర్ని కిట్టు అధికారులకు వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పిటిషన్ లో పేర్కొన్న నాని, కిట్టు హోం శాఖ ముఖ్య కార్యదర్శి, కృష్ణా జిల్లా ఎస్పీ, కలెక్టర్, డీఎస్పీ మచిలీపట్నం ఆర్డీఓ, తహశీల్దార్ ను ప్రతివాదులుగా చేర్చిన మాజీ మంత్రి రేపు విచారణకు రానున్న పేర్ని నాని, కిట్టు ముందస్తు బెయిల్ పిటిషన్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పది వేల నకిలీ పట్టాలు పంపిణీ చేసినట్లు పేర్ని నాని, కిట్టులపై ఆరోపణలు.

# సామాజిక మాధ్యమాలను మంచికి మాత్రమే ఉపయోగించండి

## సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదుమందమర్రి ఎస్. ఐ. రాజశేఖర్

**మందమర్రి నివాస్ న్యూస్ జూన్ 11**

సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన వాట్సప్ పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ. హెచ్చరించారు.

మందమర్రి ఎస్.ఐ మాట్లాడుతూ

రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిధంగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ ,ట్విట్టర్ ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్ యాప్, గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని ఫోటోలు, వీడియోలు పోస్టులు చేసిన వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ యొక్క వాట్సప్ గ్రూప్ అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ , ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదులి చేయబడతాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్ళపైన ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.. సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు కచ్చితంగా గమనించి



ఫార్వర్డ్ చేయాలని ఈ విధంగా సూచించారు...

# జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగుడ్డ పుష్పా నగేష్ భద్రాచల సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజ నిర్వహించారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 11 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న భద్రాచలం లో ఉన్న శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి. దర్శనం చేసుకుని రామచంద్రపురం డివిజన్ అభివృద్ధి గురించి మరియు పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలి అని సకాలంలో వర్షాలు పడి వ్యవసాయం పుంజుకోవాలి అని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్



# వర్షాకాలంలో విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది.


## హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11 హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తోంది. జి.హెచ్.ఎం.సి పరిధిలోని మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను హైడ్రాకు అప్పగించింది. వరద నీటిని చెరువులు, నాలాల్లోకి మళ్లించే వ్యవస్థ సరిగా లేదు. ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేశాం. ఈ ఏడాది వర్షాకాలంలో సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం –హైడ్రా కమిషనర్ రంగనాథ్



# ఇక ఏసీల తయారీపై కొత్త రూల్స్


ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11 ఇక పై నుంచి దేశ వ్యాప్తంగా ఏసీలపై కేంద్రం కొత్త రూల్ ఏసీల వినియోగం సంబంధించి ఇక నుంచి కొత్త రూల్స్ తీసుకురాబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్లాల్ ఖట్టర్ వెల్లడించారు. ఏసీ టెంపరేచర్స్ 20ళీ – 28ళీ డిగ్రీల మధ్యే ఉండేలా స్టాండర్డ్ టెంపరేచర్ సెట్టింగ్స్ తీసుకొస్తాం. అంటే యూజర్లు 20ళీ కంటే తక్కువ, 28ళీ కంటే ఎక్కువ టెంపరేచర్ పెట్టలేరు. దీనిపై తయారీదారులతో చర్చలు జరుగుతున్నాయి. విద్యుత్ ఆదాతో పాటు కర్బన సంబంధ వ్యర్థ పదార్థ ఉత్పత్తిను తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నాం.



# ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

పిఠాపురం**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రకతి వ్యవసాయాన్ని సమాజానికి ఎంతో మేలు చేస్తుందని విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. బుధ వారం ఎరువాక పౌర్ణమి పర్వది నాన్ని పురస్కరించుకుని నూతన ఆశ్రమ ప్రాంగ ణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతిని ఆరాధిస్తూ, ప్రకృతిలో ఉండే పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ, సేంద్రీయ ప్రకృతి పద్ధతుల ద్వారా మానవుడు తన మనుగడకు కావలసిన ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తులను సాధించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ రైతులు డి.వెంకన్న, డి.సూరిబాబు, వై.చంద్రావతి, డి. పెద్దనాగేశ్వరరావు, జి.వీరభద్ర రావులను ఘనంగా సత్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త నడింపల్లి రామగోపాలవర్మ డ్రోన్లతో వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. అంబాజీపేట హార్టికల్చర్ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బివి.చలపతి వివిధ పంటలలో జీవ నియంత్రణ పద్ధతులను వివరించారు.

## షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు ఏ పి పి ఎస్ సి అలర్ట్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 11

ఏపీలో షెడ్యూల్డ్ కులాలను గ్రూప్ 1, 2, 3 అని 3 గ్రూపులుగా సబ్ క్లాసిఫికేషన్ చేయడానికి ప్రభుత్వం జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వన్ టైమ్ ప్రొఫైల్ రిజిస్ట్రేషన్(ఓటిపిఆర్) ఉన్న ఎస్ సి అభ్యర్థులు.. తమ షెడ్యూల్డ్ కుల గ్రూపును ఓటిపిఆర్ లో నమోదు చేయాలని కోరింది. కమిషన్ వెబ్సైట్ www.psc.ap.gov.in ని సందర్శించాలని సూచించింది. రాబోయే జాబ్ నోటిఫికేషన్ల ఆన్లైన్ దరఖాస్తుకు ఇది తప్పనిసరి అని తెలిపింది.

## ప్రముఖ సినీ దర్శకుడు ఏఎస్ రవికుమార్ చౌదరి కన్నుమూత



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 11

గుండెపోటుతో మృతిచెందిన రవికుమార్ చౌదరి రవికుమార్ దర్శకత్వం వహించిన సినిమాలు యజ్ఞం, వీరభద్ర, ఆటాడిస్తా, ఏం పిల్లో ఏం పిల్లడో, సౌఖ్యం, లేడీ బ్రూస్‌లీ, పిల్లా నువ్వులేని జీవితం రవికుమార్ చివరి చిత్రం తిరగబడరా సామీ రవికుమార్ మృతిపట్ల తెలుగు దర్శకుల సంఘం సంతాపం

## కళ్లు బైర్లు కమ్మేలా వామ్మో కాళేశ్వరం ఈఈ అక్రమాస్తులు ఇన్ని వందల కోట్లా

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11

హైదరాబాద్ ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారం కేసులో నీటిపారుదలశాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసాలతో పాటు బంధువుల ఇళ్లలోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏకకాలంలో 12 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు చేపట్టిన దాడుల్లో నూనె శ్రీధర్‌కు రూ.200కోట్లు ఆస్తుల్ని గుర్తించినట్లు సమాచారం. ఏసీబీ అధికారుల దాడుల్లో హైదరాబాద్‌తో పాటు 15 చోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారుల గుర్తించారు. హైదరాబాద్ , కరీంనగర్ వరంగల్‌లో 19 ప్లాట్లు, తెల్లాపూర్‌లో విల్లా, అమీర్‌పేటలో కమర్షియల్ కాంప్లెక్స్, కరీంనగర్‌లో 16 ఎకరాల వ్యవసాయ భూమి, హైదరాబాద్ లో ఇండివ్యూజువల్ హౌస్, నాంపల్లిలో మల్టీ స్టోరేజ్ బిల్డింగ్, పలు హోటల్స్ బినామీ పెట్టుబడులు పెట్టినట్లు ఏసీబీ అధికారులు సోదాల్లో తేలినట్లు సమాచారం. నూనె శ్రీధర్ తన కుమారుడు డెస్టినేషన్ మ్యారేజీని థాయిలాండ్‌లో చేసినట్లు ఆధారాల్ని సేకరించారు. దీంతో పాటు భారీగా



బంగారం, నగలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. కాగా, నూనె శ్రీధర్ ఎస్ఆర్ఎస్పీ డివిజన్-8లో ఈఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6,7,8 ప్యాకేజీల పనులను ఆయన పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా కూడా శ్రీధర్ వ్యవహరిస్తున్నారు.

## కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి కోసం పోలీసుల గాలింపు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 11

తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడలో గాలిస్తున్న పోలీస్ బృందాలు

మహానాడు సందర్భంగా టీడీపీ కార్యకర్తలపై హత్యాయత్నం చేశారని కేసు రాఘవరెడ్డిపై C/NO 360/15 ,U/sec 191(2,) ,191(3),324 (4),109 r/w 190 BMS సెక్షన్ల నమోదు

## ఇక హైదరాబాద్ అంటేనే సినిమా సిటీ:భట్టి



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 11

హైదరాబాద్ ను సినిమా సిటీగా అభివృద్ధి చేయడం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సచివాలయంలో భట్టి అధ్యక్షతన మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి సంబధిత అధికారులతో సినీ పరిశ్రమపై సమీక్ష సినిమా షూటింగ్ అనుమతుల కోసం సింగిల్ విండో పద్ధతిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశం సినిమా థియేటర్లలో క్యాంటీన్ల ద్వారా విక్రయిస్తున్న తినుబండారాల ధరలను నియంత్రించాలని సూచనలు


## కెన్యాలో ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రవాస భారతీయుల దుర్మరణం

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11 మృతులంతా ఖతార్‌లో నివసిస్తున్న వారని భారత దౌత్య కార్యాలయం వెల్లడి మొత్తం 28 మంది ప్రవాస భారతీయులు కెన్యా పర్యటనకు వెళ్లిన బృందం నైరోబిలోని భారత హైకమిషన్ అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నం బస్సు అదుపు తప్పి లోయలో పడిందని స్థానిక మీడియా కథనాలు, కారణంపై దర్యాప్తు కెన్యాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ప్రవాస భారతీయులు మృతి చెందారు. వీరంతా ఖతర్‌లో నివసిస్తున్న వారని, కెన్యా పర్యటనకు వెళ్ళిన సమయంలో ఈ దుర్ఘటన సంభవించిందని ఖతార్‌లోని భారత దౌత్య కార్యాలయం మంగళవారం ధ్రువీకరించింది. ఖతార్‌లో నివసిస్తున్న 28 మంది ప్రవాస భారతీయుల బృందం కెన్యాకు



విహారయాత్రకు వెళ్లింది. వీరు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఐదుగురు భారతీయులు మరణించినట్లు తమకు సమాచారం అందిందని ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. మాకు అందిన సమాచారం ప్రకారం, ఈ దురదృష్టకర ఘటనలో ఐదుగురు మరణించారు. నైరోబిలోని భారత హైకమిషన్ (హెచ్‌సీఐ) అధికారులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మేము వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం.

## రోదసి యాత్రకు సిద్ధమవుతున్న శుభాంశు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11

యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్రకు సిద్ధమవుతున్నారు. బుధవారం సాయంత్రం 5:30 గంటలకు ఈ ప్రయోగాన్ని చేపట్టనున్నారు. ఈ మిషన్ కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు మంగళవారం పయనం కావాల్సి ఉంది. అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఉన్న ఫ్లోరిడా ప్రాంతంలో వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో బుధవారానికి వాయిదా వేశారు. భూమి నుంచి బయల్దేరిన 28 గంటల తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)తో ఈ వ్యోమనౌక అనుసంధానమవుతుంది.

## భారత్‌లో పెరుగుతున్న కరోనా కేసులు, మరణాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11

దేశంలో 7 వేలు దాటిన కొవిడ్ కేసులు 24 గంటల్లో 306 కొత్త కేసులు నమోదు, ఆరుగురు మృతి దేశంలో ప్రస్తుతం 7,121 కరోనా యాక్టివ్ కేసులు ఈ ఏడాది ఇప్పటివరకు కొవిడ్‌తో 74 మంది మృతి కేరళ, ఢిల్లీ, మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్‌లలో రోజు రోజుకు పెరుగుతున్న కొవిడ్ కేసులు ఒక్క కేరళలోనే 2,223 కరోనా యాక్టివ్ కేసులు ఏపీలో 72, తెలంగాణలో 11 కొవిడ్ యాక్టివ్ కేసులు

## తత్కాల్ కొత్త రూల్ ఆధార్ ఓటీపీ ఉంటేనే ట్రైన్ టికెట్లు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11 దిల్లీ రైల్వే తత్కాల్ టికెట్లకు సంబంధించి కేంద్రం కొత్త నిబంధనను తీసుకొచ్చింది. కేవలం ఆధార్ ధ్రువీకరణ ఉన్న వ్యక్తులే జులై 1 నుంచి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్/యాప్‌లో ఆధార్ అథంటికేటెడ్ వ్యక్తులకే టికెట్ బుకింగ్ అవకాశం కల్పించాలని రైల్వే శాఖ తన సర్క్యులర్‌లో పేర్కొంది. అలాగే, జులై 15 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ బేస్డ్ ఓటీపీని తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు అన్ని జోన్లకు తాజాగా సర్క్యులర్ జారీ చేసింది. రైల్వే శాఖకు చెందిన టికెట్ బుకింగ్ కౌంటర్లు, అధీకృత ఏజెంట్లు కూడా తత్కాల్ టికెట్లు బుక్ చేయాలంటే వ్యక్తుల మొబైల్‌కు వచ్చే ఆధార్ ఓటీపీని ఎంటర్ చేయాల్సి ఉంటుందని తన సర్క్యులర్‌లో పేర్కొంది. అధీకృత ఏజెంట్లకు తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు తొలి 30 నిమిషాల పాటు అవకాశం ఇవ్వబోమని స్పష్టంచేసింది. అంటే ఏసీ



తరగతులకు ఉదయం 10.30 గంటల తర్వాత, నాన్ ఏసీ తరగతులకు ఉదయం 11.30 గంటల తర్వాత మాత్రమే టికెట్ బుకింగ్‌కు వెసులుబాటు కల్పించనున్నారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఐఆర్‌సీటీసీ తమ సిస్టమ్స్‌లో మార్పులు చేసుకోవాలని రైల్వే శాఖ సూచించింది. అనధికారిక టికెట్ బుకింగ్‌లను నిలిపివేయడానికి గానూ రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

24 గంటల ముందే వెల్లడి

ట్రైన్ బయల్దేరడానికి కంటే నాలుగు గంటల ముందు మాత్రమే ప్రస్తుతం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న టికెట్ల స్టేటస్ తెలుస్తోంది. ఇకపై 24 గంటల ముందే ఆ వివరాలు వెల్లడించేందుకు రైల్వే శాఖ సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా బికనేర్ డివిజన్‌లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు రైల్వే బోర్డుకు చెందిన సీనియర్ అధికారి వెల్లడించారు. వెయిటింగ్ లిస్ట్ టికెట్ కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రయోగాత్మకంగా దీన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

## ప్రకాశం పొదిలిలో జగన్‌కు నిరసన సెగ.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 11

పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వచ్చిన జగన్. నల్ల బెలూన్లు, ప్లకార్డులతో మహిళల నిరసన. మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్. సాక్షి డిబెట్?లో మహిళలపై అసభ్య వ్యాఖ్యలకు నిరసన. నిరసనకారులపై రాళ్లు, చెప్పులు విసిరిన వైసీపీ మూకలు. వైసీపీ మూకల దాడిలో కానిస్టేబుల్?కు గాయాలు.

## హైకోర్టు న్యాయవాదికి సన్మానం



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఏలేశ్వరం : ఎస్సి, ఎస్టి నిరుపేద సమస్యల పరిష్కారానికి హైకోర్టులో పోరాడుతున్న ప్రముఖ న్యాయవాది ఎం.చలపతిని సిపిఎం, సిపిఐ ఎంఎల్ (వినోద్ మిశ్రా) పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. బుధవారం లింగంపర్తిలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ భూస్వాములు, దళారులు చేతుల్లో ఆక్రమణలకు గురైన వందలాది ఎకరాలను పేదలకు అందేలా హైకోర్టులో పోరాడి ఆర్డర్లు తెచ్చిన ఘనత న్యాయవాది చలపతిదేనని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ ఫీజులు కోసం కాకుండా న్యాయం కోసం పనిచేస్తున్న అతి తక్కువ మంది న్యాయవాదుల్లో చలపతి ఒకరిని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చలపతిని నాగార్జున యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా నియమించి గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రెడ్డి ఆనందపాల్, మహిళా నాయకురాలు గండేటి నాగమణి, జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు, న్యాయవాది గండేటి కిషోర్‌కుమార్, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన వాయిదా

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11 తెలంగాణలో గ్రూప్-3 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ధృవ పత్రాల పరిశీలన ప్రక్రియ వాయిదా పడింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ, మంగళవారం సాయంత్రం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను జూన్ 18వ తేదీ నుంచి జులై 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ జూన్ 6న ఒక షెడ్యూల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అయి తే, ఈ ప్రక్రియను ప్రస్తుతా నికి నిలిపివేస్తున్నట్లు కమిషన్ తాజాగా వెల్లడించింది. గ్రూప్-3 సర్టిఫికెట్ల వెరిఫి కేషన్ ప్రారంభించడానికి ముందే గ్రూప్-2 నియామక ప్రక్రియను పూర్తి చేయాలని పలువురు అభ్యర్థుల నుంచి టీజీపీఎస్సీకి విజ్ఞప్తులు అందాయి.



ఈ వినతులను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, గ్రూప్- 3 ధృవపత్రాల పరిశీలనను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు తన వెబ్ సైట్లో పేర్కొంది. టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్ ఈ విషయంపై స్పందిస్తూ, గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు సంబంధించిన కొత్త తేదీల షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

## పత్రాలు లేని 48 ద్విచక్ర వాహనాలు సీజ్

యు.కొత్తపల్లి : సరైన పత్రాలు లేని 48 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను సీజ్ చేసినట్లు పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపారు కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మూలపేట పరిసర ప్రాంతాల్లో బుధవారం పిఠాపురం, గొల్లప్రోలు, యు కొత్తపల్లి ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో కార్డెన్, సెర్చ్ నిర్వహించగా 48 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, 20 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానితులను గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందుకోవాలని తెలిపారు.


# 3 నెలల రేషన్ ఇంకా తీసుకోలేదా? మీకో బిగ్ అలర్ట్ గుడ్ న్యూస్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11

తెలంగాణలో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొన్ని చోట్ల స్టాక్ లేకపోవడంతో సమస్యలు తలెత్తాయి. రేషన్ అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ పంపిణీ గడువు ముగిస్తే.. ఇక రేషన్ తీసుకోలేమేమోనని కంగారు పడుతున్నారు. ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రేషన్ పంపిణీ గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ జూన్ 30వ తేదీలోపు వారి కోటా పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 3 నెలల స్టాక్ అందుబాటులో ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అన్ని రేషన్ షాపులు పని చేస్తాయన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చౌక ధరల దుకాణాలు తెరిచే ఉంటాయని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో దాదాపు 48శాతం కార్డుదారులకు 3 నెలల రేషన్ సరుకులను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి కార్డుదారునికి రేషన్ సరుకులు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. కార్డుదారులు రేషన్ బియ్యాన్ని ఎవరికైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బియ్యం విక్రయించిన వారు పట్టుబడితే కార్డు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 3 నెలల రేషన్ ను జూన్ లోనే పంపిణీ చేయాలని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. కేంద్రం సూచనలతో తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. జూన్, జూలై, ఆగస్ట్ కోటా సన్న బియ్యాన్ని ఈ నెలలోనే పంపిణీ చేస్తోంది. బయోమెట్రిక్ ద్వారా నెలనెలకు ధ్రువీకరణ వేర్వేరుగా చేయాలని అధికారులు సూచించారు

# అందుబాటులోకి తెలంగాణ టెట్ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ కోసం క్లిక్ చేయండి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 11

టెట్ హాల్ టికెట్ తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టీజీ టీ ఈ టి 2025)కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్– 1బీ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి.

హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ కోసం క్లిక్ చేయండి

జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ –2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ –1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు టెట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్–2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# రేపటి నుంచి స్కూళ్లు పునఃప్రారంభంకొత్త టైమింగ్స్ ఇవే




హైదరాబాద్ దివాస్ న్యూస్ జూన్ 11

తెలంగాణ రాష్ట్రంలో స్కూళ్లు రేపటి నుంచి అనగా గురువారం, జూన్ 12, 2025 నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 11 వరకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో, ప్రభుత్వ మరియు ఎయిడెడ్ స్కూళ్లు ఈ కొత్త విద్యా సంవత్సరంలో తమ తలుపులు తెరవనున్నాయి. విద్యాశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రైమరీ స్కూళ్లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నడుస్తాయి. అదే విధంగా, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు కొనసాగుతాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కొత్త విద్యా సంవత్సరానికి సన్నద్ధం కావాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. స్కూళ్ల పునఃప్రారంభంతో విద్యా వ్యవస్థ మళ్లీ ఊపందుకోనుంది.

# కొత్త పించన్లు ఎప్పుడు..? కౌన్సిలర్ రవి కుమార్...



అమలాపురం /మండపేట నివాస్ న్యూస్ ప్రతినిధి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అయినా ఇంకా కొత్త పించన్లు ఒక్కటి కూడా మంజూరు చేయలేదని మండపేట పుర పాలక సంఘం 8వ వార్డు కౌన్సిలర్, వైఎస్ఆర్సిపి మండపేట నియోజకవర్గ ఆర్ టి ఐ యాక్ట్ అధ్యక్షులు మందపల్లి రవికుమార్ ఆరోపించారు.గత వైసీపీ హయాంలో నిరంతర పింఛన్లు ప్రక్రియ కొనసాగేదని గుర్తు చేశారు. వికలాంగ, వితంతు ప ఒంటరి మహిళ చర్మకారులు, డప్పు కళాకారులు హెచ్ఐవి కిడ్నీ డయాలసిస్ పెన్షన్లు కోసం దరఖాస్తు చేసి ఏడాదిగా నిరీక్షిస్తున్నారని పేర్కొన్నారు. సదరన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు.వృద్ధాప్య పెన్షన్లు, కళ్ళు గీత కార్మిక పెన్షన్లు, అన్ని రకాల పెన్షన్లు రాకపోవడంతో ప్రజలు అనేక బాధలతో ఇబ్బంది పడుతున్నారనీ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్లు అందజేస్తామని చెప్పిన మాట ఏమైందనీ ప్రశ్నించారు.కుటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజలకు ఇచ్చిన మాట వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్ కి ప్రైజ్ మనీ కప్పు అందజేసిన వైఎస్ఆర్సిపి శ్రేణులు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 11: డా.బి.అర్ అంబేద్కర్ కోనసీమ అయినవిల్లి పేదపాలెం లో దేవరపల్లి గౌతమ్, దంగేటి ప్రసాద్,జల్లి గోపి ఆర్గనైజింగ్ చేసిన అంబాజీపేట మండలం వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ క్రికెట్ రోర్నమెంట్ విన్నర్స్ కి విన్నర్ కప్పు , ప్రైజ్ మనీ అందచేసిన వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ జిల్ల అధ్యక్షులు చిర్ల జగ్గిరేడ్డి , అమలాపురం పార్లమెంట్ పరిశీలకలు జక్కంపూడి విజయలక్ష్మి , పి.గన్నవరం నియోజకవర్గం కొ.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు మాజి ఎం.ఎల్.ఎ పాముల రాజేశ్వరి దేవి, రాష్ట్ర కార్య దర్శి చెల్లుబోయిన శ్రీనువాసరావు,కుడిపూడి బరత్ భూషన్, వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న క్రోసూర్ ఇంచార్జ్ తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి ఈరోజు కోసూరు మండలంలోని స్థానిక లూథరన్ చర్చి ఆవరణలో బాలల పార్లమెంట్ పిల్లలకు నాయకత్వ లక్షణాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత క్రోసూరు మండల గుడ్ షెఫర్డ్ ఇంచార్జ్ టి లక్ష్మణ్ వహించారు ముఖ్య అతిథిగా క్రోసూరు మండల ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నట్లయితే సమాజంలో మంచి నాయకులుగా ఎదిగి సమాజంలో అభివృద్ధికి తోడ్పడతారన్నారు నాయకులు బాధ్యతగా నమ్మకంగా నిజాయితీగా స్వార్థం లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు నడిపించినవాడు మంచి నాయకుడు అన్నారు పిల్లలు కష్టపడి ఇష్టంగా చదివి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ ఈ బాలల పార్లమెంటులో పిల్లలే మంత్రులుగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించుకోవాలి ఒక మంచి నూతన సమాజాన్ని నిర్మించాలన్నారు ప్రతినెల ఒక్కొక్క మంత్రి ఒక సమస్య మీద పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్రావు సంస్థ సిబ్బంది బత్తుల బాబు పవన్ కుమార్ బ్యుల అందుకూరు బాలమర్తి క్రోసూరు గ్రామాల బాలల పార్లమెంటు లీడర్స్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాద్

(తొలి దళిత కార్డియాలజిస్ట్) పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కథనం



భారతదేశంలో మొట్టమొదటి దళిత కార్డియాలజిస్ట్, తెలుగు రచయిత మరియు రాజకీయ విశ్లేషకుడు, 1978 నుండి 1982 వరకు రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో నాయకుడిగా పనిచేసి దళిత మరియు విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా ఉన్న డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు !

డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెంలో ఒక దళిత కుటుంబంలో జూన్ 9,1954లో జన్మించారు. ఆయన ప్రారంభ జీవితం సవాళ్లతో కూడుకున్నది, కానీ ఆయన దృఢ సంకల్పంతో విద్యను అభ్యసించారు, చివరికి కార్డియాలజీలో మార్గదర్శకుడిగా మారారు.

విద్య మరియు కెరీర్.....

ఆయన హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ మరియు ఎండి పొందారు, తరువాత కేరళలోని శ్రీ చిత్ర తిరునాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీలో కార్డియాలజీలో పోస్ట్–డాక్టోరల్( డి ఎం) పూర్తి చేశారు. ఆయన న్యూఢిల్లీలోని నిమ్స్ లో పనిచేశారు మరియు ఖమ్మంలో స్పందన హార్ట్ కేర్ సెంటర్‌ను స్థాపించి ఆ ప్రాంతంలో గుండె సంరక్షణకు గణనీయంగా దోహదపడ్డారు.

రాజకీయ మరియు సామాజిక క్రియాశీలత.....

డాక్టర్ గోపీనాథ్ మూడు దశాబ్దాలకు పైగా దళిత మరియు విప్లవాత్మక విద్యార్థి రాజకీయాల్లో బలంగా పాల్గొన్నారు. ఎమర్జెన్సీ ఎత్తివేత తరువాత రాడికల్ విద్యార్థులు 'రోడ్ టూ రెవల్యూషన్'లో భాగంగా తెలంగాణాలో పెద్ద ఎత్తున ఉద్యమాల్లో లీనమయ్యారు. ఈ రోడ్డు మీదికొచ్చి కలిసిన గోపీనాథ్ 1978 ఫిబ్రవరిలో రాడికల్ విద్యార్థి సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. చెరుకూరి రాజకుమార్ (ఆజాద్) ఈ సంఘానికి అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు.

1982లో మద్రాసులో 'నేషనాలిటీ క్వశ్చన్ ఇన్ ఇండియా మీద అఖిల భారత విద్యార్థి సెమినార్ ఏర్పాటు మొదలు విద్యార్థి ఉద్యమం అఖిల భారత స్థాయిలో ఏర్పాటుదాకా రాజ్‌కుమార్, గోపీనాథ్ లాంటివాళ్లు పూనుకుని చేసినవే. గోపీనాథ్ గారు 1978 నుండి 1982 దాకా అనేక మహత్తర పోరాటాలు చేసిన రాడికల్ విద్యార్థి సంఘానికి నాయకుడుగా ఉన్నాడు. రాడికల్ విద్యార్థి సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు గాను, తర్వాత రెండు పర్యాయాలు అధ్యక్షుడిగానూ పనిచేసారు. అప్పట్లో ఇది విద్యార్థి రాజకీయాల్లో ఆయన ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది.

డాక్టర్ ఎం. ఎఫ్. గోపీనాథ్ భారతీయ సమాజంలో ఒక విశిష్ట వ్యక్తిగా నిలుస్తారు, వైద్యం, సాహిత్యం మరియు సామాజిక కార్యకలాపాలలో ఆయన చేసిన మార్గదర్శక కృషికి ప్రసిద్ధి చెందారు. తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెంలో జన్మించిన ఆయన జీవిత ప్రయాణం అణగారిన వర్గాల పట్ల స్థితిస్థాపకత మరియు అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.

ప్రారంభ జీవితం మరియు నేపథ్యం....

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతంలోని దళిత కుటుంబంలో డాక్టర్ గోపీనాథ్ గారు జన్మించడం సామాజిక న్యాయం పట్ల ఆయన నిబద్ధతను రూపొందించింది. అయ్యవారిగూడెంలో పెరిగిన ఆయన సామాజిక–ఆర్థిక సవాళ్లను ఎదుర్కొన్నారు, ఇది బహుశా ఆయన తరువాతి క్రియాశీలత మరియు రచనలను ప్రభావితం చేసింది. ఆయన ప్రారంభ జీవితం అడ్డంకులను అధిగమించడానికి నిదర్శనం, ఆయన బహుముఖ కెరీర్‌కు వేదికగా నిలిచింది.

విద్యా ప్రయాణం మరియు వైద్య వృత్తి....

డాక్టర్ గోపీనాథ్ విద్యా కార్యకలాపాలు హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ మరియు (ఎండి) తో ప్రారంభమయ్యాయి, ఇది వైద్య విద్యకు ప్రసిద్ధి చెందిన ప్రతిష్టాత్మక సంస్థ. కేరళలోని శ్రీ చిత్ర తిరునాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీలో కార్డియాలజీలో పోస్ట్–డాక్టోరల్ డిఎమ్ పూర్తి చేయడం ద్వారా ఆయన తన నైపుణ్యాన్ని మరింతగా పెంచుకున్నారు, ఇది అధునాతన వైద్య శిక్షణకు ప్రసిద్ధి చెందింది. ఆయన వైద్య వృత్తిలో న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో ముఖ్యమైన పాత్రలు పోషించారు, అక్కడ ఆయన వైద్య గుండె సంరక్షణకు దోహదపడ్డారు తరువాత, ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మంలో స్పందన హార్ట్ కేర్ సెంటర్‌ను స్థాపించారు, ఇది స్థానిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాన్ని మెరుగుపరిచింది. 1979లో హైదరాబాద్ మెడికల్ కౌన్సిల్ (హెచ్‌ఎంసి)లో 8442 నంబర్‌తో ఆయన నమోదు చేసుకోవడం ఆయన వృత్తిపరమైన స్థాయిని నొక్కి చెబుతుంది.

రాజకీయ ప్రమేయం మరియు క్రియాశీలత....

డాక్టర్ గోపీనాథ్ గారు రాజకీయ ప్రమేయం మూడు దశాబ్దాలకు పైగా విస్తరించి, దళిత మరియు విప్లవాత్మక విద్యార్థి రాజకీయాలపై దృష్టి సారించింది. ఆయన రాడికల్ స్టూడెంట్ యూనియన్ (ఆర్ ఎస్ యు)లో కీలక వ్యక్తి, 1978 నుండి 1982 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ కాలంలో, ఆయన ముఖ్యమైన ఉద్యమాలలో పాల్గొన్నారు, వీటిలో ఇంజనీరింగ్ అడ్మిషన్లలో రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ అంతటా పాలిటెక్నిక్‌లలో యాభై రోజుల సమ్మె మరియు విశాఖపట్నంలో బస్సు మార్గాలను జాతీయం చేయాలనే ఆందోళనలు ఉన్నాయి. ఆయన నాయకత్వ పాత్రలు వ్యవస్థాపక ఉపాధ్యక్షుడిగా మరియు తరువాత అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు కొనసాగాయి, ఇది విద్యార్థి రాజకీయాల్లో ఆయన ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. ముఖ్యంగా, సీతారామయ్య కస్టడీ నుండి తప్పించుకోవడంలో ఆయన పాత్ర ఉందని ఆరోపిస్తూ 1983లో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు ఇది విప్లవాత్మక కార్యకలాపాలలో ఆయన లోతైన ప్రమేయాన్ని హైలైట్ చేస్తుంది. ఆయన రాజకీయ పని సామాజిక సమానత్వం పట్ల ఆయన నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది, తెలంగాణలో "విప్లవ మార్గం" ఉద్యమంలో భాగమైన అత్యవసర పరిస్థితి తర్వాత( ఆర్ ఎస్ యు)ప్రయత్నాలతో ఆయన అనుబంధంలో ఇది కనిపిస్తుంది.

సాహిత్య రచనలు....

తెలుగు రచయితగా, డాక్టర్ గోపీనాథ్ తన అనుభవాలను మరియు సామాజిక పరిశీలనలను ప్రతిబింబిస్తూ సాహిత్యానికి గణనీయమైన కృషి చేశారు. ఆయన ప్రచురించిన రచనలలో ఇవి ఉన్నాయి:

1 ) కులంకలి : నిర్దిష్ట వివరాలు పరిమితం అయినప్పటికీ, సామాజిక లేదా సాంస్కృతిక ఇతివృత్తాలను అన్వేషించే రచన కావచ్చు.

2 ) నా పొగరు మిమ్మల్ని గాయపరిచిందా.. అయితే సంతోషం : వ్యక్తికరణలో తీవ్రమైనదిగా వర్ణించబడిన ఈ పుస్తకం పలు సాహితీ వేదికలపై సమీక్షలలో గుర్తించినట్లుగా, బాల్యం నుండి యుక్తవయస్సు వరకు కొనసాగుతున్న ఆర్థిక ఇబ్బందులు మరియు సామాజిక వివక్షత యొక్క అతని అనుభవాల నుండి తీసుకోబడింది

3 ) నా మంచం నా ఇష్టం : మరొక సాహిత్య రచన, బహుశా వ్యక్తిగత ప్రతిబింబాలు లేదా సామాజిక విమర్శలపై దృష్టి పెడుతుంది. తెలుగు సాహిత్యంలో వాటి ఔచిత్యాన్ని సూచిస్తున్నాయి. ఆయన రచనలు వాటి తీవ్రతకు ప్రసిద్ధి చెందాయి, ఆయన నేపథ్యం మరియు సామాజిక క్రియాశీలత నుండి ఉద్భవించాయి, ఆయన అణగారిన వర్గాల స్వరంలా గుర్తింప బడ్డాడు.

ఇతర రచనలు మరియు వారసత్వం....

డాక్టర్ గోపీనాథ్ గారు సామాజిక క్రియాశీలత రాజకీయాలు మరియు సాహిత్యానికి మించి విస్తరించింది. ఆయన మహాత్మా జ్యోతిరావు ఫూలే మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రోత్సహించడం, సామాజిక సంస్కరణ మరియు విద్యను నొక్కి చెప్పడం లక్ష్యంగా ఫూలే–అంబేద్కర్ జాతీయ అధ్యయన సంస్థను స్థాపించారు ఈ చొరవ దళిత వర్గాలను ఉద్ధరించడానికి మరియు సామాజిక సమానత్వం గురించి అవగాహనను వ్యాప్తి చేయడానికి ఆయన నిబద్ధతను నొక్కి చెబుతుంది ఖమ్మంలో ఆయన స్పందన హార్ట్ కేర్ సెంటర్‌ను స్థాపించడం కూడా ఆరోగ్య సంరక్షణ సదుపాయాన్ని మెరుగుపరచడానికి, ముఖ్యంగా పేద జనాభాకు ఆయన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది

డాక్టర్ వై.ఎఫ్. గోపీనాథ్ జీవితం వైద్య నైపుణ్యం, రాజకీయ క్రియాశీలత మరియు సాహిత్య వ్యక్తీకరణల సమ్మేళనం, ఆయనను తెలంగాణ మరియు వెలుపల కీలక వ్యక్తిగా చేసింది. భారతదేశపు మొట్టమొదటి దళిత కార్డియాలజిస్ట్‌గా ఆయన మార్గదర్శక పాత్ర, విద్యార్థి రాజకీయాల్లో ఆయన నాయకత్వం మరియు ఆయన సాహిత్య



సహకారాలతో కలిపి, ఆయన బహుముఖ ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది ఆయన రచనలు సామాజిక న్యాయం మరియు సమానత్వం వైపు, ముఖ్యంగా దళిత వర్గాలకు, ప్రయత్నాలను ప్రేరేపిస్తూనే ఉన్నాయి

# ఆదివాసీలపై హత్యా రాజకీయాలు తగవు..

## ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఖండన

నివాస్ న్యూస్ ప్రతినిధి ,దుమ్ముగుడెం మండలంలోని వీవీఆర్ ఫంక్షన్లో హాలునందు ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక కుంజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో ఓపథకం ప్రకారం ఆదివాసీ యువత పై రకరకాల కారణాలుసాకుగా చూపుతూహత్యలుచేస్తున్నారని వీటి పై నిఘావర్గాల వైపల్యంస్పష్టంగాకనిపిస్తుందని సంఘనాయకులు విచారం వ్యక్తం చేశారు ఇటువంటి హత్యారాజకీయాల విషసంస్కృతిని ప్రోత్స హిస్తున్న వారు ఎంతటి వారైనా కఠిన శిక్షపడేలాపోలీసుఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రశాంతమైన భద్రాచలంలో ఆదివాసీల పై కక్ష కట్టిహత్యలు చేయడమనేది దేనికిసంకేతం?కొంతమంది గిరిజనేతరులు వాళ్ళ స్వార్ధ పూరిత, వ్యక్తి గత అవసరాలకోసం చేస్తున్న పనులకుఅడ్డువస్తున్నందుకా ! లేదా వారితో సమాన జీవనం గడుపుతున్నందుకా!పక్కా ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తూ వారిపైనే హత్యలు చేయడమనేది వాళ్ళ మూర్ఖత్వానికి పరాకాష్ట అని ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలని జరుగుతున్న పరిణామాలపై



ఆదివాసీలోకం నిశితంగా పరిశీలిస్తుందని ఇకనైనా నిఘావర్గాలు మేల్కొవలన్నారు ఈసమావేశంలో గౌరవ అధ్యక్షులు కొమరం దామోదరరావు, కార్యదర్శి కణితిరాముడు, కోడిచంటి పాల్గొన్నారు

# ఒత్తిడి రహిత జీవితానికి యోగా : శిఖా శాంసన్..






క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఊటుకూరులో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీని పురస్కరించుకొని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో బుధవారం యోగాపై అవగాహన ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ హాజరై మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరగబోయే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న, ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా యోగాను ప్రతి ఒక్క ఇంటికి కే కాకుండా ప్రతి వ్యక్తికి కూడా అందేలా మనమందరం కృషి చేయాలని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా వైద్య ఆరోగ్యశాఖ తరపున మండలంలో జూన్ 21 వరకు ప్రతిరోజు యోగ పై ఏదో ఒక రకమైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలను జాగృతం చేస్తున్నామని చెప్పారు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్రబి2025 ను గట్టి సంకల్పంతో ప్రతి ఒక్కరు భావితరాల వారికి అందించాలని సంకల్ప ద్వేయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఒత్తిడి రహిత జీవితానికి యోగ ఉపయోగపడుతుందని, డయాబెటిస్, హైపర్ టెన్షన్, స్థూల కాయం వంటి జీవనశైలి రుగ్మతను నుంచి యోగ రక్షణ కల్పిస్తుందని శాంసన్ అన్నారు. ఆరోగ్య, ఆనంద, ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరు తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. యోగ సాధనలో మానసిక సమస్యలకు శారీరిక రుగ్మతల నుండి విముక్తి కూడా లభిస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు యోగాపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాబుల వివరించారు. యోగా కేవలం వ్యాయామము కాదు. అది ఒక జీవన విధానం అని ఆమె అన్నారు. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాబుల, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు పోరు బాట కార్యక్రమం విజయవంతం : మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్





సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 11ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి, బుధవారం నాడు ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలోని పొగాకు బోర్డు కంపెనీ వద్ద రైతు పోరుబాట కార్యక్రమంలో ఆయన రావడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్ర రైతాంగం తరపున, ప్రకాశం జిల్లా కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పీఏసీ సభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేకంగా ఆయన పట్ల హర్షం వ్యక్తం చేశారు, శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం నాడు పొదిలి పట్టణంలో పర్యటించిన తర్వాత జన ప్రభంజనం వేలకు వేలాది సంఖ్యలు ప్రజలు తండోప తండాలుగా తరలిరావడం ఎంతో సంతోషంగా ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేడర్ కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్ర రైతాంగానికి సంబంధించిన పంటలను అధిక సంఖ్యలో మీరు పండించినట్లయితే అందుకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుంటామని నమ్మించి నట్టేట ముంచిన కూటమినేతలను పట్ల డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు, పొదిలి పట్టణంలో శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన పూర్తిస్థాయిలో విజయవంతం అవడం పట్ల ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి కార్యకర్తకు ప్రతి నాయకుడు ప్రతి సోదరుడికి, ప్రతి అక్క ప్రతి చెల్లికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొదిలి పట్టణంలో పొగాకు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు కిలో 280 రూపాయలు చొప్పున ధర కొనుగోలు చేసే విధముగా చర్యలు తీసుకుంటామని వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారని డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు, 2023 24 సంవత్సరంలో కిలో పొగాకు 366 రూపాయలు ఉండగా ఇప్పుడు కేవలం 244 రూపాయలు ధర కూడా లేకపోవడంతో రైతుల పూర్తిగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు, గత ప్రభుత్వములో మూడు వేల కోట్ల రూపాయల ధరల స్థిరీకరణ ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు పోటీ పెరిగి గిట్టుబాటు ధర పెరిగిందన్నారు డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో పూర్తి స్థాయిలో విజయవంతం అవడం పట్ల ఆయన ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా కూటమి నేతలు రైతాంగానికి సంబంధించిన పంట కి గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని, లేనిపక్షంలో ప్రభుత్వంపై, ఒత్తిడి తెచ్చి, రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు చేపడతామని మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారని డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు, ఏది ఏమైనప్పటికీ ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో బుధవారం నాడు రైతు పోరాబాట కార్యక్రమం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పోరుబాట కార్యక్రమానికి వచ్చిన సందర్భముగా పూర్తిస్థాయిలో ప్రజలు ఆయనకు మద్దతు పలికి వేలకు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు,

# షైనింగ్ స్టార్ అవార్డు గ్రహీతకు అభినందన

ఐ.పోలవరం నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యా వ్యవస్థలో నాణ్యత,ప్రమాణాలు పెంచేందుకు 10వతరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా షైనింగ్ స్టార్ -2025 ప్రతిభా అవార్డులను అందజేసింది. ఐ.పోలవరం మండలం,జి.వేమవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నుండి 10వ తరగతిలో మండలంలోనే అధిక మార్కులు సాధించిన పెనుమాల నాగ వైష్టవిక జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీమ్ బాషా సమక్షంలో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా రూ 20వేలు నగదు,ప్రశంసాపత్రం, పతాకాన్ని బహూకరించి సత్కరించారు. పలువురు నాగవైష్టవి ని అభినందించారు. బుధవారం వారి తల్లిదండ్రులు శ్రీనివాసరావు,ది వ్య విలేకర్లతో మాట్లాడుతూ మా అమ్మాయికి ఈ అవార్డు ఇవ్వటం మాకు ఎంతో ఆనందంగా ఉందని, అన్ని విధాల మా అమ్మాయిని ప్రోత్సహించి అధిక మార్కులు వచ్చేలా కషి చేసి మంచి పేరు తెచ్చిన ఉపాధ్యాయులకు అభినందలు తెలియజేశారు.




## పరిశీలనలకే పరిమితమవుతున్న ప్లంజ్ పూల్ పనులు

శ్రీశైలం :నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీశైలం ఆనకట్ట దిగువ భాగాన ఉన్న ప్లంజ్ పూల్ లో అండర్ వాటర్ వీడియోగ్రఫీ సర్వే రెండో రోజుకు చేరింది. పరిశీలనకే ప్లంజ్ పూల్ పనులు పరిమితం అవుతున్నాయని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. విశాఖ సిలైన్ ఆఫ్ షేర్ డయింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చెందిన 14 మంది బృందం సభ్యులు అత్యాధునిక కెమెరాలతో నీటిలో దిగి ప్లంజ్ పూల్ లోతు, విస్తీర్ణం పై వీడియోగ్రఫీ పనులను ముమ్మరంగా చిత్రీకరిస్తున్నారు. భవిష్యత్తులో ఆనకట్టకు ముప్పు తప్పదని నేషనల్ డ్యాం సేఫ్టీ బృందం సూచించింది. ఆమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ప్లంజ్ పూల్ పై వివిధ కమిటీలతో అధ్యయనం చేయిస్తున్నారు.

# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ



మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ



మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా

అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని,



అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.

## నివాస్ సినిమా న్యూస్

# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.